

## మహిళలను అవమానించినవారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావక్తి-నెల్లూరు**

మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, ఎనలిస్టు కొమ్మినేని శ్రీనివాస్, ఆ కథనాన్ని ప్రసారం చేసిన ఛానల్ పై చర్యలు తీసుకోవాలని ఐదో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం రూరల్ తెలుగు మహిళా నేతల ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ నిన్నటి రోజున ఆ ఛానల్లో డిబేట్ నిర్వహించి అమరావతి రాజధాని దేవతల రాజధాని కాదు.. వేశ్యల రాజధాని అని జర్నలిస్ట్ కష్ణంరాజు మాట్లాడడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ దేశంలో ఒక మహిళను దేవతలా పూజిస్తారని అటువంటివారిని వేశ్యలతో పోల్చడం దుర్మార్గమన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న తెలుగు మహిళలు

# నేటితో బది'లీలలు' ముగింపు..!

**ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ ప్రక్రియ నేటితో ముగియనుంది. గత నెల 15 నుంచి 2 వతేది వరకు తొలిత సమయం ఇచ్చారు. సమయం సరిపోకపోవడంతో 9 వ తేది వరకు పొడిస్తూ ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసింది. ఎంపి, ఎంఎల్ఎల సిఫార్సు లేఖలకే అధికారులు తొలి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిసింది. ఆ తర్వాత ఉద్యోగ సంఘాల సిఫార్సు తీసుకున్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో అనేక లీలలు కనిపిస్తున్నాయి. తొలిత వెబ్ కౌన్సిలింగ్, మ్యానివల్ కౌన్సిలింగ్ చెప్పినా అక్కక్కడా అమలు జరగలేదు. సీనియార్టీ కాకుండా ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలుస్తోంది. నేటితో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సాదరణ బదిలీల ప్రక్రియ ముగియనుంది. అనేకచోట్ల ఇందుకోసం ప్రక్రియ కొనసాగుతున్నాయి. కొందరు ఎంఎల్ఎలు నేరుగా సిఫార్సుల లేఖలు అందజేశారు. మరికొందరు వ్యక్తిగతంగానూ సిఫార్సుల లేఖలు దక్కించుకున్నారు. ఆయా నియోజవర్గాల్లో ఎంఎల్ఎలు సిఫార్సులకే ప్రాదాన్య కల్పిస్తున్నారు. దీంతో అధికార పార్టీ నేతలకు గులాం..సలాం గిరి చేస్తున్నారనే సిఫార్సులు దక్కాయి. అందరి ఉద్యోగుల వివరాలు ఎంఎల్ఎ వద్ద లేకపోయినా చోట నాయకులు చెప్పినవారికే లేఖలు దక్కాయి.**

### -ఉపాధ్యాయాల్లో గందరగోళం
### -సిఫార్సులకే తొలి ప్రాధాన్యత
### -ఉద్యోగుల్లో ఆందోళనలు

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ కోసం అదికారపార్టీ నేతలు, చోట నాయకులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ ప్రదర్శనలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్యులు ప్రకారం నేటి సాయంత్రంతో బదిలీల ప్రక్రియ ముగియనుంది. ఇది మళ్లీ వాయిదా పడినా అశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది బదిలీలు పూర్తి చేసింది. తాజాగా గత నెల 15 నుంచి జూన్ 2 వతేది వరకు సాధరణ బదిలీలు నిర్వహించాలని జిఒ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో అనేక నిబంధనలు పెట్టారు. ఎన్ని నిబంధనలున్నా చివరికి స్ధానిక ఎంఎల్ఎ ఎవరికి సిఫార్సు చేస్తే వారికే బదిలీ ఇవ్వాలనే ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. దీంతో పెద్ద ఎత్తున ఎంఎల్ఎ కార్యాలయం నుంచి అధికారులు, సిబ్బంది సిఫార్సుల లేఖలు సంపాదించారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున చేతులు మారినట్లు విమర్శలు వస్తున్నాయి. ఆదాయ వనరులుండే శాఖలలోని ఉద్యోగులు కొంత ఖర్చులు పెట్టి మరీ బదిలీ సిఫార్సులు పొందారని సమాచారం. అధిక వసతులున్న చోట , ఆదాయం వచ్చే ప్రాంతాల్లో పోస్టింగ్‌లు...నగరంలోనూ, లేదా దగ్గరగా ఉద్యోగం చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఎవరినో ఒకరిని పట్టుకొని తమకు అనుకూలమైన చోటకు బదిలీ చేయించుకోడానికి ఉద్యోగులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా మండలాల్లో ఉండే స్ధానిక నేతలకే ఎక్కువ గిరాకీ కనిపిస్తుంది. వారి చట్టు, వారి ఇళ్ల చుట్టూ ఉద్యోగులు, సిబ్బంది తిరుగుతున్నారు.

ఎంఎల్ఎ సిఫార్సు లేఖలు దాదాపు అందిరికీ అందాయి. ఇప్పటికే ఆయా శాఖలు, కలెక్టరేట్‌లో కసరత్తు పూర్తి చేశారు. . . గత ప్రభుత్వంలోనూ, ఇప్పుడు రాష్ట్ర కేంద్రం నుంచి స్ధానిక ఎంఎల్ఎ సిఫార్సు లేఖల ప్రకారమే బదిలీలు చేయాలనే ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. ఎంపి,ఎంఎల్ఎల లేఖలకు ప్రాధాన్యత పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగులు పరిస్ధితి ఎంఎల్ఎలకు తెలియకపోయినా స్ధానికంగా ఉండే నేతలు సిఫార్సులు చేస్తున్నారు. ఇందులో కొందరు నేతలు జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయి. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో గతంలో జరిగిన బదిలీల్లో ఒక్కొ ఎంఎల్ఎ 500 నుంచి వెయ్యి సిఫార్సు లేఖలు ఇచ్చినట్లు సమాచారం. సుమారుగా ఆరు వేల లేఖలు అధికారులకు అందినట్లు తెలిసింది. కొందరు ఎంఎల్ఎలు ఒక్క పోస్టుకు ఒక్క లేఖ ఇవ్వగా , కొందరు అడిగిన వారందరికీ లేఖలు ఇచ్చి తరువాత తమ మనుషులు పంపి సరఫరేటుగా లేఖలు ఇప్పించారు. కొందరు నేరుగా ఉన్నతాధికారులకు పోన్లు చేసి తమకు అనుకూలమైన వ్యక్తులకు పోస్టింగ్‌లు ఇప్పిం చుకున్నారు. తాజాగా అదే పరిస్ధితులు కనిపిసు_న్నాయి. నేటితో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ముగియనుంది.

**ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం ..!**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు బదిలీల కోసం గత నెల 15న జిఒ విడుదల చేసింది. ఇందులో ప్రధానంగా ఉపాధ్యాయుల బదిలీల్లో అనేక అవకతవకు జరిగనిట్లు తెలుస్తోంది. హెచ్ఎంలు, బిఇడి అసిస్టెంట్స్‌కు వెబ్ కౌన్సిలింగ్ ద్వారను, ఎస్‌జిటిలు, ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులకు మ్యాన్‌వల్‌గా బదిలీలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిచింది. ఇది అమలు జరిగినట్లు కనిపించడం లేదు. సీనియర్ జాబితా పట్టించుకోలేదని చెబుతున్నారు. నేటితో ఉపాధ్యాయుల బదిలీలు ముగస్తుండడంతో సంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయసంఘాలు కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహంతో ఉన్నాయి.

కాకాణి పూజితను పరామర్శిస్తున్న వైసిపి నేతలు

## కాకాణి పూజితకు పరామర్శ

**ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్**

డైకాస్ రోడ్డులోని మాజీ మత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆయన కుమార్తె కాకాని పూజతను ఎంఎల్‌సి తలసిలా రఘురాం, మాజీ మత్రి పి అనిల్ కుమార్ యాదవ్, సిటీ ఇన్‌ఛార్జి పి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. కాకాణిపై అక్రమ కేసులు పెట్టి జైలు పంపారన్నారు. వారి వెంట స్ధానిక వైసిపి నాయకులు ఉన్నారు.

# ముగిసిన 'కాకాణి' పోలీస్ కస్టడీ

### -మళ్లీ జైలుకు తరలింపు
### -నేడు బెయిల్ పిటిషన్ విచారణ
### -12న వైఎస్ జగన్ రాక

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిది**

మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మూడు రోజుల పోలీసు కస్టడి ముగిసింది. ఆదివారం సాయంత్రం ఆయనను జిల్లా జైలుకు తరలించారు. పొదకూరు రుస్తుం మైన్స్ అక్రమాలపై అరెస్టై జిల్లాలో జైల్లో రిమాండ్‌లో ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోర్టు ఆదేశాలతో మూడు రోజులు పోలీసులు కస్టడికి తీసుకున్నారు. కృష్ణాపట్నం పోలీసు స్టేషన్‌లో ఆయనను విచారించారు. అనేక విషయాలు రాబట్టుకున్నట్లు సమాచారం కస్టడి ముగియంతో ఆదివారం పోలీసు బందోబస్తు నడుమ జిల్లా జైలకు తరలించారు. నేడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణకు రానుంది. రిమాండ్ గడువు ముగియనుంది. కాకాణికి బెయిల్ మంజూరు అవుతుందా లేదా అనే అనుమానం కలుగుతొంది. ఇదిలా ఉంటే మరో నాలుగు కేసులు ఆయనపై నమోదైనట్లు తెలిసింది. ఇదిలా ఉంటే వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12న కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ కానున్నారు. ఆయన కాకాణిని కలిసి మళ్లీ విజయవాడ వెళుతారు. ఇందుకోసం వైసిపి శ్రేణులు బారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆశావర్కర్లకు కనీస వేతనం అందజేయాలి

### ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ

**ప్రజాశక్తి-నెల్లూరు**

గడిచిన 20 ఏళ్లుగా ప్రజలకు వైద్య ఆరోగ్యసేవలను అందించడంలో కీలక భూమికను పోషిస్తున్న ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అందజేయాలని ఏపి ఆశా వర్కర్సయూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఆశాలకు ప్రభుత్వం పనిభద్రత కల్పించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇటీవల ఆశా కార్యకర్తలు టి.బి వ్యాధిగ్రస్తుల వద్దకు వెళ్ళి గళ్ల సేకరించి పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లాలని చెప్పడం దారుణంగా ఉందన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు జిల్లాలో నమోదు అవుతున్న నేపథ్యంలో ఆశాలు టి.బి వ్యాధిగ్రస్తుల వద్దకు వెళ్ళి గళ్ల తీసుకోని పరీక్షా కేంద్రాలకు వెళ్ళాలని చెప్పడం దుర్మాం గమన్నారు. టి.బి. వ్యాధిగ్రస్తులను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకెళ్ళి గళ్ల పరీక్షల అనంతరం వారి నివాస ప్రాంతాలకు తరలించాలని జిల్లా అధికారులు చెప్పాలి కాని, ఏఎన్ఎంలు , ఆరోగ్య కార్యకర్తలు చేయాల్సిన పనులు ఆశాలు చేయాలని చెప్పడం సరికాదన్నారు. ఎన్‌సిడి, సిడి కార్యక్రమాలను ఆశాలచేత నిర్వహించడం సరికాదన్నారు. మరికొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ఆశాలతో క్లీన్ చేయిస్తున్నారని, ఇటువంటి పనులు ఆశాల చేత చేయించడం న్యాయమేనా అని ప్రశ్నించారు. ఇటువంటి అనేక సమస్యలకు జిల్లా అధికారులు, ప్రభుత్వం పరిష్కారం చూపించాలని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఈ.విజయలక్ష్మి, ఈ.శిరీషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

# 'ఆనం'కు సింహపురిలో చెరగని ముద్ర

### ఘనంగా వెంకటరెడ్డి విగ్రహ పున:ప్రారంభం

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

ఆనం కుటుంబానికి సింహపురిలో చరగని ముద్ర ఉందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ కుటుంబం పేదల కోసం పనిచేస్తూ, తమకుంటూ ప్రత్యేక స్ధానం సంపాదంచకుందని మంత్రులు పి. నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని రామలింగాపురం సెంటర్‌లో సింహపురి సేవాసమితి అధ్వర్యంలో ఆనం వెంకటరెడ్డి విగ్రహ పున ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ఎంఎల్ఎతోపాటు, పెద్ద ఎత్తున ఆనం అభిమానులు తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పలువురు ప్రజా ప్రతినిధులు హజరైయ్యారు. .తొలుత తాత ఆనం వెంకటరెడ్డి జీవిత ప్రస్ధానాన్ని మనుమరాలు ఆనం కైవల్యా రెడ్డి వివరించారు. అనంతరం ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునఃఆవిష్కరణను, పైలాన్ ను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆనం వెంకటరెడ్డి జీవిత సంగ్రహం పుస్తకాన్ని మంత్రి నారాయణ ప్రారంభించారు. తొలి ప్రతిని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మంత్రి నారాయణ అందజేశారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి ఆనం వెంకటరెడ్డి గురించి ఎంతచెప్పినా తక్కువేన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప మనిషి ఆనం వెంకటరెడ్డి అని కొనియాడారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ చేసే భాగ్యం కలగటం అదష్టంగా భావిస్తున్నామన్నారు. తమ కుటుంబానికి ఆనం వెంకన్న బాబుతో సత్సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. విఆర్సీ హై స్కూల్ ని స్థాపించి ప్రారంభించిన ఘనత ఆనం వెంకట రెడ్డికే దక్కుతుందన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా రాజకీయ ముఖచిత్రంలో తమ తండ్రి ఆనం వెంకటరెడ్డిది చెరగని ముద్ర అన్నారు. మహామహులతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి అని వ్యాఖ్యానించారు. ఏసీ సుబ్బారెడ్డి తమ్ముడిగా కాక శిష్యుడిగా పనిచేసారని తెలిపారు.ఆనం వెంకటరెడ్డి జ్ఞాపకార్ధంగా మంత్రి ఆనం ప్రత్యేక చొరవతో దాతలు తాళ్లూరి గిరి నాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, వేలూరు కేశవ చౌదరి, మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, కొండ్రెడ్డి రితీష్ కుమార్ రెడ్డి, హర్షా రెడ్డి సమకూర్చిన ఆరు వాహనాలను ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల పోలీస్ స్టేషన్లకు అందజేశారు. ఎస్పీ కష్ణ కాంత్ కు ఈ వాహనాల తాళాలను మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు అందజేసి జెండా ప్రారంభించారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి, ఎన్డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ,టిడ్కొ చైర్మన్ అజయ్ కుమార్ , సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నేతలు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బిజెపి నేత దువ్వూరు రాధాకృష్ణారెడ్డి రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నేత మాదాల వెంకటేశ్వర్లు, మాజి ఎమ్మెల్సీ మాదాసు గంగాధర్ ,ఆనం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు, ఎంఎల్ఎలు

## రక్తదానం మిన్న

**ప్రజాశక్తి-కందుకూరు**

విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రిలో ఒక పేషెంట్‌కు హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదు గ్రూపు అయిన ఎ-విఇ(ఎనెగిటివ్) రక్తము అవసరము అని తెలుసుకున్న బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యుడు అయిన కందుకూరు పట్టణం ప్రకాశం కాలనీకి చెందిన ఉప్పుటూరి వంశీ స్పందించారు. కందుకూరు నుండి విజయవాడ వెళ్లి రక్త దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. సరైన సమయానికి వచ్చి రక్తదానం చేసిన వంశీ కి పేషెంట్ తరుపు బంధువులు కతజ్ఞతలు తెలియజేశారు. కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ వంశీ ప్రతి మూడు నెలలకు ఒకసారి తన అరుదు గ్రూపు రక్తాన్ని అవసరం అయిన వారికి దానం చేస్తూ చాలా మంది ప్రాణాలు కాపాడారని కొనియాడారు.

## ఎంసెట్‌లో కందుకూరు విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి-కందుకూరు**

కందుకూరు పట్టణానికి చెందిన భద్రిరాజు వెంకట మణి ప్రీతమ్ కు ఆదివారం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో స్టేట్ 10వ ర్యాంకు సాధించాడు. ప్రీతమ్ తల్లి తండ్రులు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు. భద్రిరాజు నారాయణ మూర్తి గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు, రజని ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ప్రీతమ్ తాతగారు కీ.శే. భద్రిరాజు లక్ష్మీ నరసింహారావు కూడా టీచర్ గా అందరికి సూపరిచితులు. తమ కుమారుడికి 10 ర్యాంకు రావడం పట్ల ప్రీతమ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారి బంధువులు స్నేహితులు, వారితోపాటు ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మెన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మంచిరాజు మురళీమోహన్, గాయత్రి రామకష్ణ, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, బి వి ఎల్ మూర్తి బంధుమిత్రులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మణిప్రీతమ్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు

## ఉపాధ్యాయులకు వెన్నుపోటు : పర్వతరెడ్డి

**ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :** కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారికి వెన్నుపోటు పొడిచిందని ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం స్ధానిక డైకాస్ రోడ్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 50 వేల మందికి పైగా ఉపాధ్యాయులు మోసపోయారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు విద్యార్ధులకు ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. 34 వారాలపాటు ప్రతి శుక్రవారం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారి డిమాండ్లు రాసుకుని వాటిని నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యా శాఖా మంత్రిగా నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.తక్షణమే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## కార్యాలయానికి బోర్డు పెట్టరూ..

**ప్రజాశక్తి -సైదాపురం :**మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో రెండు సచివాలయాలు నిర్మించారు. అందులో పంచాయతీ కార్యాలయనాఇకి ఒకటి కేటాయించగా రెండోది సచివాలయం మండల పరిషత్ కార్యాలయం పక్కన కేటాయించారు. ఆ రెండో కార్యాలయానికి ప్రభుత్వ కార్యాలయం పైన సచివాలయం బోర్డు లేకపోవడంతో సచివాలయం ఉందో. లేదో తెలియక జనం ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయంపై నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలిని జనం కోరుతున్నారు.

## శ్మశానం ఆక్రమణకు యత్నం

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** : శ్మశాన స్థలం ఆక్రమణ ప్రయత్నాన్ని మళ్ళీ ముస్లిము సోదరులు అడ్డకోవడంతో మండలంలోని ఈదూరు గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకొంది. ఈదూరు గ్రామానికి చెం దిన ముస్లిముల శ్మశాన వాటికలో కొంత భాగాన్ని అదే గ్రామానికి చెంది న టిడిపి నాయకులు కొద్ది రోజుల కిందట చేసిన ఆక్రమణ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కాగా మళ్లీ శ్మశానాన్ని ఆక్రమించే ప్రయత్నాన్ని ముస్లింలు అడ్డుకొన్నారు. దీంతో ఘటనా స్థాలిలో ఉద్రిక్తత నెలకొంది.

## త్వరలో 'విపిఆర్' కంటి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి** వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. ప్రతి గ్రామానికి వైద్యులను పంపి కంటి పరీక్షలు చేయిస్తామన్నారు. అవసరం అయినవారికి ఆపరేషన్స్ కూడా చేయించే బాధ్యత తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం పదిమంది దివ్యాంగులకు విపిఆర్ నివాసంలో ట్రై సైకిల్స్ అందజేశారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

**ప్రజాశక్తి-నెల్లూరు**

జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో , యువతతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎస్‌పి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేశారు.

## కార్మికుల సంక్షేమానికి నిధులు వినియోగించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులు ఆ రంగంలోని కార్మిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భ.ని.కా సంఘం నగర కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని పలు డివిజన్లలో భవన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలో, 16వ డివిజన్ పరిధిలోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో, 45వ డివిజన్ పరిధిలోని గచ్చుకాలవ సెంటర్ ప్రాంతంలో నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిట అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ సంక్షేమ బోర్డులోని డబ్బులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. 11 వ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ ప్రాంతంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా పిండి కొట్టు శ్రీనివాసులు, కర్రేటి వెంకటేశ్వర్ల ఎన్నికోవడంతో పాటు 17 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అదే విధంగా 16వ డివిజన్ పరిధిలోని కుర్రాల మడుగు సంఘంలో 14 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేసి అధ్యక్ష కార్యదర్శులుగా పుట్టా వెంకటేశ్వర్లు పొన్నూరు శంకర్ ను ఎన్నుకున్నారు. 45వ డివిజన్ పరిధిలోని గచ్చుకాలవ సెంటర్ లో 21 మందితో నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అత్తులూరు కార్తీక్ దామవరపు ప్రదీప్ లను ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పిట్ల సూర్యనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు సంపూర్ణమ్మ నాయకులు రామిశెట్టి శ్రీనివాసులు పసుపులేటి మల్లికార్జున గువ్వల శ్రీనివాసులు కొమరగిరి సుబ్బారావు షేక్ మస్తానమ్మ వి పద్మ కోసూరు ఆనంద్ పసుపులేటి రవి ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

**ఉట్లపల్లివారిపాలెంలో**

# కరెంట్ కష్టాలు..!

**విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం**
**ఎంఎల్ఎ చెప్పినా ఖాతరు చేయని వైనం**
**గ్రామస్తులు పెదవివిరుపు**

**ప్రజాశక్తి - లింగసముద్రం :**మండలంలోని ఉట్లపల్లివారి పాలెం గ్రామస్తులకు విద్యుత్ సమస్య తీరడం లేదు. యర్రారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని ఉట్లపల్లివారిపాలెం గ్రామంలో ఏళ్ల తరబడి స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేక కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి.స్థానిక ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి తమ గోడును విన్నవించగా ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో 25 స్తంభాలు,రెండు ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమని ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు చేయించారు. అయితే నెలలు గడుస్తున్న సమస్య మాత్రం నేటికీ పరిష్కారం కాలేదు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ దాటవేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఆర్డీఎస్ కింద స్తంభాలు వేసినప్పటికీ అసంపూర్తిగానే పనులు చేశారన్నారు.



గ్రామంలో పగలు వెలుగుతున్న వీధి దీపాలు

**సర్వీస్ వైర్ కనెక్షన్‌కు ఇబ్బందులు**

గ్రామంలో ఇళ్ల మధ్యలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల రెండు మూడు వందల మీటర్ల దూరం నుండి సర్వీస్ వైర్ ను లాక్కొని తమ ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇప్పించుకోవలసిన దుస్థితి ఉంది. దీని గురించి పలుమార్లు అధికారులకు వివరించిన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

**ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి**

గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల సమీపంలో ట్రాన్సార్మర్ ను ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్‌ఖు పెట్టలేదు.దీంతో విద్యుత్ సమస్యలు గ్రామంలో తరచు ఉత్పన్నమవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి గ్రామంలోని విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె దగ్గర ఉన్న గ్రామస్తులు

**పగలు వెలుగుతున్న వీధి దీపాలు**

గ్రామంలో గత ఏడు నెలల నుంచి వీధి దీపాలు పగలు కూడా వెలుగుతోనే ఉంటాయి. వీధి దీపాలను ఆర్పేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో లైట్లు 24 గంటలు వెలుగుతూ ఉన్నాయి.దీనివల్ల పంచాయితీకి భారం పడుతున్నప్పటికీ అటు పంచాయతీ అధికారులు గానీ ఇటు కరెంటు అధికారులు కానీ చోద్యం చూస్తూ ఉన్నారు.

ఉట్లపల్లివారిపాలెంలోని శ్మశాన వాటిక

**శ్మశాన వాటికు విద్యుత్ సరఫరా ఇవ్వాలి**

గ్రామం సమీపంలోనే ఉన్న శ్మశాన వాటికకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని గ్రామస్తులు అనేకసార్లు అధికారులను కోరుకున్నారు.అధికారులు వెంటనే విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## త్వరలో సమస్యకు పరిష్కారం

**షేక్ ఫిరోజ్,**
**విద్యుత్ శాఖ ఎఈ - లింగసముద్రం**

గ్రామంలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. ఆర్డీఎస్ కింద స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన గ్రామాల్లో కూడా పనులను ప్రారంభించడం వల్ల కొంత ఆలస్యం జరిగింది. గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యను, ట్రాన్సార్మరం ఏర్పాటు వంటి పనులను చేస్తాము.

## 19న రాష్ట్రస్థాయి పోటీలు

**ప్రజాశక్తి-దుత్తలూరు**

ఉదయగిరి నియోజకవర్గంలోపాటు, రాష్ట్రంలో నలుమూలల ఎంతో పేరుగాంచిన నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాల ఉత్సవాల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగానే 19వ తేదీన రాష్ట్ర స్థాయిలో సీనియర్ ఎడ్ల బండ్ల ప్రదర్శన పోటీలు జరగనున్నాయి. శ్రీ వెంగమాంబ సేవా సమితి మొదటి బహుమతిగా రూ.70వేలు, రెండవ బహుమతిగా శ్రీ వెంగమాంబ దేవస్థానం నర్రవాడ వారు మూడో బహుమతిగా రూ.50వేలు, ఐదవ బహుమతిగా రూ.40వేలు, నాలుగో బహుమతిగా శ్రీ వెంగమాంబ దేవస్థానం నర్రవాడ వారిచే రూ.30వేలు ఐదో బహుమతిగా శ్రీ వెంగమాంబ దేవస్థానం (వడ్డిపాలెం) రూ.25వేలు ఆరో బహుమతిగా లెక్కల వెంగళరెడ్డి (బిజెపి దుత్తలూరు మండల అధ్యక్షుడు) రూ.20వేలు ఏడో బహుమతిగా రవదాని అంకాలమ్మ మేకపాటి కుటుంబ సభ్యులు నర్రవాడ రూ.15వేలు, వైఈఆర్ చరిత గుల్ (ట్రస్ట్ ఎస్ఎస్‌పేట (వై సుబ్బారెడ్డి) రూ.10వేలు తొమ్మిదో బహుమతిగా ఈ సంవత్సరం పోటీలో గెలుపొందిన వారికి బహుమతిగా ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన వ్యవస్థాపకధర్మకర్త మరియు వ్యవస్థాపక ధర్మకర్తలు తుమ్మల వెంకట సురేష్ బాబు, ఆలయ కార్యనిర్వహణ అధికారిణి వెట్టిగుంట ఉష్ణశ్రీ తెలియజేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి-వింజమూరు** : గ్రామంలోని వైజర్ జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆ శ్రీ శేగు నరేష్ దాతృత్వంతో జూన్ 6వ తేదీ నుండి నిర్వహిస్తున్న శంకర నేత్రాలయం వారి ఉచిత కంటి వైద్య శిబిరంలో గత మూడు రోజులుగా సుమారు 353 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 70 మందికి కంటిలోని శుక్లాలను తొలగించే దానికి శస్త్ర చికిత్సలు అవసరమని డాక్టర్లు గుర్తించారు. వీరికి 10వ తేదీ నుండి చెన్నై నుండి వచ్చే శంకర నేత్రాలయం ప్రముఖ ప్రాంగణంలోని నెంజమూరులోని వైజర్ జూనియర్ కళాశాలలో మొబైల్ వాహన థియేటర్లలో అధునాతన పరికరాలను ఉపయోగించి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ప్రధాన నిర్వాహకులు యల్లల రఘురామిరెడ్డి మాట్లాడుతూ 13వ తేదీ వరకు అవసరమైన వారికి కంటి పరీక్షలు చేయటం జరుగుతుందని అదేవిధంగా 14వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు చేస్తారని ఈ సదవకాశాన్ని ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న యోగా శిక్షణ

**ప్రజాశక్తి-నెల్లూరు నగరం** : ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని స్థానిక మూలాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానంలో ఆదివారం రెండోరోజు కొనసాగించారు. ఈ కార్యక్రమం 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు, జిల్లా ఆగ్నికుల క్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ సాయంత్రం 5 నుంచి, 5 గంటల వరకు యోగా తరగతులు నిర్వహించబడునని తెలిపారు. యోగా శిక్షకులు కంచి ఆనంద్ రెడ్డి, కంచి భార్గవ్ కృష్ణ తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. మూలాపేట శాఖా సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తరగతులకు ఆసక్తి కలిగిన పిల్లలు, పెద్దలు ఆసక్తిగా యోగా తరగతులలో పాల్గొంటున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## గంగాభవాని జాతర ప్రారంభం

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : మండలంలోని వేంపాడు గ్రామ పంచాయతీలో వెంగమాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ గంగాభవాని అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకి నిలుపు, కుంభభలి, జలాది స్నానం అనే అనే కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలందరూ కూడా పూజా కార్యక్రమాలలో పాల్గొని ఈ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తిరునాళ్ల మహోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-కావలి** : కావలి రూరల్ మండలం కొత్త సత్రం గ్రామంలో వెంచేసియున్న ముందర పొలిమేర తల్లి, శ్రీ కోదండ రామస్వామి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం ఉదయం పాల్గొన్నారు. ఎంఎల్ఎకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారన్నారు.

## ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

**ప్రజాశక్తి ఐత్తిగుంట** : బిఎంఆర్ చౌటపల్లి ట్రస్ట్ సౌజన్యంతో ఫుట్‌బాల్ శిక్షకుడు, సీనియర్ జర్నలిస్ట్ నవీన్ పర్యవేక్షణలో క్రీడాకారులకు ఫుట్‌బాల్ షూస్ బనియన్లు, నిక్కర్లను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంతర్జాతీయ సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు చెన్నై విశ్రాంత ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్ మహేంద్ర (మను) పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నవీన్ మాట్లాడుతూ బిఎస్‌ఆర్ ట్రస్ట్ వారి సహకారంతో పిల్లలకు ఫుట్‌బాల్ కోచింగ్ నిర్వహించి వారికి స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం బిట్రగుంటలో సమ్మర్ ఫుట్‌బాల్ కోచింగ్‌ను నిర్వహిస్తామని తెలిపారు. సీనియర్ ప్లేయర్ కిరణ్ శిక్షణలో అరవపాలెం గ్రౌండ్లో ఒక శిబిరం, దీపక్ శిక్షణలో బోజనీపేట రైల్వే గ్రౌండ్‌లో రెండవ శిబిరం నిర్వహించాం అని తెలిపారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ బిట్రగుంట వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బర్నర్ గౌరవ అధ్యక్షుడు సుజన్ రాజ్, పి ఈ టి మాస్టర్ మార్క్, పోలీస్ కానిస్టేబుల్ రాజన్ బాబు, రవీంద్ర, సమీవుల్లా, రవికాంత్, సీనియర్ క్రీడాకారులు సునీల్ గౌస్, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా పల్లకి సేవ

**ప్రజాశక్తి-కోవూరు** : కోవూరులోని గాంధీపార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రాతఃకాలమే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం కార్యక్రమాలను రుత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోలేటి రామకృష్ణ, సుజాత కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చేవూరి కృష్ణప్రసాద్, రుత్వికులు కృష్ణస్వామి, సుబ్బయ్య స్వామి, మురళి స్వామి, నిరంజన్ స్వామి, నిర్వాహకులు మొలకల శ్రీనివాసులురెడ్డి, పొలుదాసు హరి, గాదిరాజు చక్రవర్తి భక్తులు ఉన్నారు.

## నేడు 'యోగాంధ్ర' ర్యాలీ

**ప్రజాశక్తి కోవూరు**: మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సోమవారం యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని తప్పక నిర్వహించాలని ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల్లో యోగాపై ఆ సచివాలయాల పరిధిలో ఉన్న ప్రజలకు శిక్షణ, అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మండలంలో ఉన్న అన్ని సచివాలయాల పరిధిలో యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని తప్పక నిర్వహించాలని, ఈ మేరకు ఆయా సచివాలయాల కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

## నేడు హుండీ ఆదాయం లెక్కింపు

**ప్రజాశక్తి దుత్తలూరు** : దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానంలో సోమవారం ఉదయం 10గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ వారి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, వెట్టిగుంట ఉష్ణశ్రీ, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల సమక్షంలో శ్రీ వెంగమాంబ అమ్మ వారి హుండీ లెక్కింపు జరుగునని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెట్టిగుంట ఉష్ణశ్రీ తెలియజేశారు. కావున అందరూ ఉన్నవారు పర్యవేక్షించాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

**ప్రజాశక్తి-విడవలూరు**: మండలంలోని దంపూరు పంచాయతీ దళిత కాలనీ ఆవరణలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ఠ శంకుస్థాపన టిడిపి మండల కన్వీనర్ ఆదాల శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోవూరు మార్కెటింగ్ మాజీ చైర్మన్ పుండ అచ్యుత రెడ్డి, మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, ఐ టిడిపి కార్యదర్శి నత్య సత్యం రెడ్డి, డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ ఇ నగిరి సురేందర్ రెడ్డి, దూది విజయ రాఘవన్, పంచమూర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'యోగాంధ్ర'ను విజయవంతం చేయండి

**ప్రజాశక్తి దుత్తలూరు**: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు సోమవారం ఉదయం 7:30 సమయంలో జరుగు యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని మండల స్థాయిలో అన్ని సచివాలయాల్లోని అధికారులు, సిబ్బంది ఎవరి ఆంధ్ర ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ర్యాలీ విజయవంతం చేయాలని ఎంపిడిఒ టి.హనుమంతురావు పేర్కొన్నారు. జూన్ 10వ ఉదయం 7:30 గంటలకు ఉదయగిరిలో జరుగు జిల్లా స్థాయి యోగ ఆంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు.

# కోవిడ్‌పై భయాందోళన వద్దు..

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత**

**ప్రజాశక్తి-నెల్లూరు**

జిల్లాలో ఆరు కోవిడ్ కేసులు నమోదు కావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం నమోదు అవుతున్న కోవిడ్ కేసులు ఎన్ 7, ఎల్ఎఫ్ 47 వేరియంట్స్‌గా వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. జిల్లాలో కోవిడ్ కేసులు నమోదైన తరుణంలో ప్రజలు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని.. అదే సమయంలో కోవిడ్ వైరస్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిచడం ఆరోగ్యకరం కాదంటున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత వైరస్ భారిన పడకుండా ఉండేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. లక్షణాలు ఏమిటో ఆమె మాటల్లో..

**ప్రశ్న. కోవిడ్-19 వైరస్ లక్షణాలు ఏమిటీ.. ప్రస్తుతం వస్తున్న వైరస్ ఏ వేరియంట్‌గా బావించవచ్చు.. నిర్ధారణకు ఎటువంటి పరీక్షలు నిర్వహించుకోవాల్సి ఉంటుంది..?**

**జవాబు.** కోవిడ్‌ను వైద్య పరిభాషలో 'ఇన్‌ఫ్లూయంజా లైక్ ఇల్‌నెస్' పిలుచుకుంటాం. దగ్గు, జలుబు, జ్వరం, గొంతునొప్పి, విరోచనాలు, వంటివి ప్రధాన లక్షణాలుగా పేర్కొనవచ్చు. ప్రస్తుతం విస్తరిస్తున్న కోవిడ్ వైరస్ ఎన్ 7, ఎల్ఎఫ్ 47 అని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ వ్యాధి నిర్ధారణకు ర్యాపిడ్ యాంటిజన్ పరీక్ష చేయాల్సి ఉంటుంది. ఈ పరీక్షల నిర్వహించేందుకు అవసరమైన కిట్స్ జిల్లాలోని అన్ని సిహెచ్‌సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో అందుబాటులో ఉన్నాయి. కోవిడ్ లక్షణాలు ఉన్నట్లు అనుమానం ఉన్న వారు ఈ పరీక్షలు నిర్వహించుకోవాల్సి ఉంటుంది. సిహెచ్‌సి, పిహెచ్‌సి, యుపిహెచ్‌సి కేంద్రాలకు వెళ్లకుండా నగరంలోని జిజిహెచ్‌కి ఆర్‌టిపిసి పరీక్షలు నిర్వహించుకోవచ్చు. ఈ పరీక్షల్లో నిర్ధారణ అయితే వ్యాధి తీవ్రతను బట్టి హెూం అసోలేషన్‌లో ఉండాలా లేక వైద్యశాలలో ఉండిచికిత్సలు తీసుకోవాలనేది వైద్యులు నిర్ణయిస్తారు. నగరంలో కోవిడ్ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు నిర్వహించేందుకు 30 పడకలు సిద్ధంగా ఉన్నాయి.

**ప్రశ్న. ఈ కోవిడ్ వైరస్‌ను నిలువరించేందుకు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వైరస్ సులువుగా ఏ వయస్సు కలిగిన వారికి వ్యాప్తి చెందుతుంది.?**

**జవాబు.** కోవిడ్ వైరస్ భారిన పడకుండా ఉండేందుకు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. వీలైనంత వరకు జనసమర్థవంతం కలిగిన ప్రాంతాలల్లో తిరగడం మానుకోవాలి. ఏదైనా అవసరం కొద్ది వెళ్ళాల్సి వస్తు మాస్కులు ధరించాలి. ప్రతి గంటకు ఒక సారి చేతులను శానిటైజేషన్ చేసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, వృద్ధులు, గర్భిణులు, పిల్లలకు ఈ వైరస్ సులువుగా సోకుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకోని వీరందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు వీలైనంత వరకు బయట తిరకుండా ఉండటం ఆరోగ్యకరం.

**ప్రశ్న. కోవిడ్ వ్యాధిగ్రస్తులకు మందులు ఏ విధంగా పంపిణీ చేస్తారు. హెూం అసైలేషన్ ఉండాలంటే ఆక్సిజన్ శాతం ఎంత ఉండాలి, వ్యాధిగ్రస్తులు ఎటువంటి ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది..?**

**ముఖాముఖి**

**జవాబు.** కోవిడ్ వైరస్‌తో భాదపడుతున్న వారికి టెలిమెడిసన్ ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ప్రతి నిత్యం వైద్యులు టెలిఫోన్ ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటారు. 94 శాతం ఆక్సిజన్ శాతం కలిగిన వారు హెూం అసోలేషన్‌లో ఉండేందుకు వైద్యులు అంగీకరిస్తారు. వైరస్‌తో బాధపడుతున్న వారు ప్రోటీన్స్ కలిగిన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. కోవిడ్ వైరస్‌తో ఎవరైతే బాదపడుతుంటారో వారి కుటుంబ సభ్యులందరు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం వస్తున్న కోవిడ్ అంత ప్రమాధకరమైనది కాదు.. అందుకని ఆ వైరస్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ప్రజాశక్తి - కావలి**

పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్" ధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం సహకారంతో కావలి పట్టణంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేశారు. మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారాం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు శేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 190 మందికి పరీక్షలను ఉచితముగా నిర్వహించి 70 మందికి ఉచిత ముగా మందులు పంపిణీ, 55 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 45 మంది కి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు తిరుపతి జిల్లాలలోని ప్రతిమండల కేంద్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని, ఈ ఉచిత శిబిరాలను కంటి సమస్యలతో బాధపడేవారు ఉపయోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎ.ఒ.కృష్ణ గల్లా, అరవింద్ నేత్రలయ సిబ్బంది వాసుదేవ రెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.రవి ప్రకాష్, కె.హరి నారపరెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, మద్దుల నరసింహారావు (మోడరన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు కోసం వచ్చిన ప్రజలు కోసం ట్రస్ట్ వారు భోజనం ఏర్పాటు చేసి, ఆపరేషన్‌కు ఎంపికైన వారిని ప్రత్యేక బస్సులో తిరుపతికి తీసుకు వెళ్లారు.

## రెడ్‌క్రాస్‌లో రామోజీరావు వర్థంతి

**ప్రజాశక్తి-కావలి**

ఈనాడు, ఈటీవీ మార్గదర్శితో సహా పలు సంస్థల వ్యవస్థాపకులు, పాత్రికేయ దిగ్గజం, పద్మభూషణ్ చెరుకూరి రామోజీరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆదివారం రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. 82వ సారి రక్తదానం చేసిన రవిప్రకాష్ కావలి రెడ్ క్రాస్ చైర్మన్, రాష్ట్ర పాలకమండలి సభ్యులు డాకారపు రవిప్రకాష్ 82వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు రవిప్రకాష్‌ను అభినందించారు. గత 4 దశాబ్దాలకు పైగా రక్తదానం చేస్తున్న రవిప్రకాష్ దాదాపు 2 లక్షల మందిని రక్తదాతలుగా మార్చారని మాజీ పాత్రికేయులు జాగర్లమూడి రామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కె హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, కలికి శ్రీహరి రెడ్డి, గాదిరెడ్డి హరనాథ్, జమున తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుస్తులు వితరణ

**ప్రజాశక్తి-కావలి**

కావలి మండల పరిధిలోని కొనదిన్నె గిరిజన కాలనీలోని గిరిజనులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గతంలో కావలి పట్టణవాసి ఇసకల వెంకట ఆదిలక్ష్మి గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఆమె చనిపోయిన తర్వాత ఆమె పేరుతో / స్కాలర్ మెమోరియల్ ట్రస్టు / ఏర్పాటు చేసి, ఆమె సోదరుడు, ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త, ఇస్కల సాయి ప్రసాద్ అదివారం పేద గిరిజనులకు ఆహారమును, నూతన వస్త్రాలు వితరణ చేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలను బడికి పంపించండి అని కోరారు. లోక్‌అదాలత్ మెంబర్ యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ పేదలకు అన్నదానం, వస్త్ర దానం చేయడం మంచి కార్యక్రమం అని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది సాయిక్రిష్ణ, సాయికిషోర్, గిరిజనులు పాల్గొన్నారు.

# కావలి మున్సిపాలిటీని చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇద్దాం..

**ప్రజాశక్తి-కావలి**

కావలి మున్సిపాలిటీలోని 40కి 40 వార్డులు కూటమి ప్రభుత్వం గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇద్దామని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి కూటమి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో ఆదివారం టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సొంతంగా కావలిలో మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోలేదని తెలిపారు. 2024 ఎన్నికల్లో కావలి పట్టణంలో టిడిపికి భారీ మెజారిటీ రావడం జరిగిందని, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల కృషి ఎనలేనిదని తెలిపారు. ఇదేవిధంగా రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మున్సిపాలిటీని కైవసం చేసుకుందామని తెలిపారు. కావలి పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఇంటింటికి ఎంఎల్ఎ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యక్రమంలో బిజెపి, జనసేన నాయకులను కలుపుకొని పోదామని, వారికి ప్రాధాన్యత ఇద్దామని తెలిపారు. కావలిపై చంద్రబాబుకు ప్రత్యేకమైన ప్రేమ ఉన్నదని, అందుకే అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. 75యేళ్ల వయసులో దేశం కోసం మోడీ, రాష్ట్రం కోసం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. తనకు టికెట్ ఇచ్చి ఎంఎల్ఎను చేసిన చంద్రబాబు రుణం తీర్చుకోలేనిదని, నా జీవితం టిడిపికి అంకితమని తెలిపారు. పార్టీని బలోపేతం చేసుకుంటూ లోకేష్‌ను ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని, ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కారంలో ఉంటామని, రాత్రి 7గంటలు తరువాత నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను స్వయంగా తెలుపుకోవచ్చని తెలిపారు. రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ ఉన్నానని, మీ ప్రోత్సాహం కూడా అవసరమని తెలిపారు. వ్యాపారాలను సైతం పక్కన పెట్టి ప్రజాసేవ చేస్తున్నానని, తనను నమ్ముకున్న ప్రజల కోసం పార్టీ స్టేనుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్ తన అనుచరులతో వచ్చి, గజమాలతో దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని సత్కరించి, గురు రాఘవేంద్ర స్వామి కాంశ్యమొమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయి విటల్, సిద్ధు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను సన్మానిస్తున్న నాయకులు

## ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత గ్రంథ పాలకులు ఏ.గోవింద్ రెడ్డి, మేధా హైస్కూల్ కరస్పాండెంట్ టి.సి.వి.సుబ్బయ్య విచ్చేశారు. ఈ ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవిజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ శిబిరాలలో వారు నేర్చుకున్న వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. అనంతరం స్టోరీ టెల్లింగ్, పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్ తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వేసవి విజ్ఞాన శిబిరాలను జయప్రదం చేయుటలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రజాశక్తి-అనంతసాగరం** : పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా విద్యార్థుల్లో అభ్యసన సృజనాత్మక విలువలు పెంపొందించడానికి

రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. 40 రోజులపాటు కొనసాగిన తరగతులు ఆదివారం నాటి బహుమతి ప్రధాన కార్యక్రమంతో ముగిసాయని గ్రంథ బాండాగారి నారాయణరావు అన్నారు. ముగింపు సమావేశానికి ఎంఇఒ-2, కె.ప్రభాకర్ రెడ్డి టిజెఎన్ఎం జడ్పీ హైస్కూల్ నూతన ప్రధానోపాధ్యాయిని ఎం.విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని, బహుమతి ప్రదానం చేశారు. అనంతరం గ్రంథ భాండాగారి ఎంఇఒ-2, హెచ్ఎంలను జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈ వేసవిజ్ఞాన తరగతులకు విద్యార్థులను పంపిన తల్లిదండ్రులకు, సహకరించిన గ్రామ పెద్దలకు, అధికారులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగవు

వరికుంటపాడులో ఫిర్యాదు చేస్తున్న టిడిపి నేతలు

**ప్రజాశక్తి -వరికుంటపాడు**

అమరావతిపై అక్కడ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్, ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టుపై చర్యలు తీసుకోవాలని వరికుంటపాడు మండలం పోలీస్ స్టేషన్‌లో టిడిపి మండలం కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పొద మాధవరావు, పి.మాధవరావు సారథ్యంలో వరికుంటపాడు మహిళా మణులు ఎస్ఐ రఘునాథ్‌కు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో గత రెండు రోజుల క్రితం వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిని దేవతల రాజధానిగా వ్యాఖ్యానించారు. దానిని జీర్ణించుకోలేని వైసిపి నేతలు, సాక్షి ఛానల్ కౌంటర్‌గా డిబేట్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ డిబేట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్ యాజమాన్యంపై ఎవన్ గానూ ఇటువంటి చర్చను కొనసాగించిన కొమ్మినేనీ శ్రీనివాసరావును ఎటు గానూ ప్రోత్సహించి మాట్లాడిన జర్నలిస్ట్ కృష్ణంరాజును ఎత్రీ గానూ కేసు నమోదు చేసి వీరందరిపై, సహకరించిన కొంతమందిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇదిలాగే కొనసాగితే రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మహిళలపై అసభ్య పదజాలంతో మాట్లాడిన వారిపై పరువు నష్టం దావా వేసేందుకు కూడా వెనుకాడేది లేదని మహిళలు ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగ్యమ్మ శాంతికుమారి నల్లగోండ్ల వెంగళరావు, చెక్క మాధవరావు, రవి, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహిళలను తీవ్రంగా కించపరిచేలా మాట్లాడుతున్న వైసిపి నేతలు, ఆ పార్టీ ఛానల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కావలి పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం హెచ్చరించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు తమకు ఓటు వేయలేదని అక్కసు వైసిపి నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతలు మృగాల మాదిరిగా మారిపోయి ఇష్టానుసారం ప్రవర్తించడం వారి బరితెగింపునకు నిదర్శనమన్నారు. వారికి త్వరలోనే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మహిళల ఆత్మాభిమానంపై, అమరావతిపై విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం వారి దిగజారుడుతనానికి పరాకాష్ట అని అన్నారు. మహిళలను కించ పరిచేలా ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో దూషణ డిబేట్లు పెట్టిన సాక్షి యాజమాన్యం, వై.యస్. భారతీ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలన్నారు. దూషించిన కృష్ణంరాజును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి, వెంటనే శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

**ప్రజాశక్తి కోవూరు** : అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అవుతుంటే దానిని చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనసొంత మీడియాలో మహిళలను ఇంత ఘోరంగా అవమానించేలా చర్చావేదిక జరగడం, అటువంటి వారు కాల గర్భంలో కలిసిపోవడం ఖాయమని కోవూరు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఓ మీడియా ఛానల్‌లో అమరావతి రాజదానిపై విద్వేషంతో మహిళలను అవమానకర రీతిలో అసత్య ప్రచారం చేసేలా చర్చావేదిక జరగడం మరింత దారుణమన్నారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధాని అని, భూములు త్యాగం చేసిన అమ్మల అమరావతి అని, జై అమరావతి అని నినాదాలు చేసిన శాంతమూర్తులు ఉన్న పవిత్ర భూమి మన రాజధాని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన సొంత ఛానెల్లో మహి ళలను కించపరిచేలా వ్యాఖ్యానాలు చేయడం ఎంతవరకు సబబన్నారు. మాజీ ముఖ్యమంత్రి సొంత ఛానెల్లో అమరావతి రాజధాని మహిళలపై వారు చేసిన వ్యాఖ్యలపై తాము తీవ్ర మనోవేధనకు గురయ్యామని, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన ఆ వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లోని మహిళలంతా ఓట్లు అనే ఆయుధంతో తమను బెంగుళూరు ప్యాలెస్‌కు పరిమితం చేసినా ఆ ఛానెల్‌కు గానీ, మనుషులకు గానీ నేటికి బుద్ధి రాలేదన్నారు. మహిళలపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోమ్ మినిస్టర్ అనితలు వెంటనే చొరవ తీసుకోవాలన్నారు. మహిళలు సిగ్గు పడేలా ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిని ఏం చేసినా పాపం లేదని మహిళలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్యక్రమంలో వేగూరు సర్పంచ్ కె.అమరావతి, మాజీ ఎంపిపిలు వెంకట రమణమ్మ, ఉమా, మాజీ సర్పంట్లు చెంచమ్మ, వనమ్మ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మెన్ రాజగోపాల్రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు కె. సుధాకర్రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వెంటేటి పెంచలయ్య, గాదిరాజు సుధాకర్, వేమిరెడ్డి హంకుమారెరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, డి.శ్రీనివాసులు నాయుడు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చక్రవర్తి, సాయిరెడ్డి, శ్రీనివాసులు, బెల్లకొండ విజయ్, కరేటి శ్రీనివాసులు, ఎంపిటిసి సునీల్ రెడ్డి, నాగరాజు, కూటమి నేతలు అల్తాఫ్, పెద్దసంఖ్యలో మహిళా నేతలు ఉన్నారు.

## 'మెట్టుకూరి'కి శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట**

మండలంలో నూతనంగా ఎన్నికైన టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు నూతనంగా ఎన్.డి.సి.సి.బి. బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మెట్టుకూరు ధనంజయ రెడ్డిని, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయనవెంట టిడిపి మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, గుడిపాడు నీటి సంఘం అధ్యక్షులు దేవరాల హజరతయ్య, చౌట భీమవరం గ్రామ టీడీపీ యూత్ నాయకులు దామెర్ల అనిల్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి**

అనారోగ్య కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 29మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.25,80,418 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కావలి పట్టణంలోని మన్నెం గోపాల క్రిష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 402 మందికి రూ.4,04,34, 051 పంపిణీ చేయడం జరిగిందని, మరో 210 మందికి చెక్కులు రావాల్సి ఉందని తెలిపారు.

## ఎఐటియుసి ఆటోస్టాండ్‌లు ఏర్పాటు

**ప్రజాశక్తి-నెల్లూరు నగరం**

నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, మూలపేట ప్రాంతాలలో నూతనంగా ఎఐటియుసి ఆటో స్టాండ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుపై పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఇప్పటివరకు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆటో కార్మికులను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, నాయకులు ఆంజనేయులు, షానవాజ్, అజీజ్ అహ్మద్, షాజహాన్ సుబ్బారాయుడు, వాహనాల మధు, ప్రసాద్, సునీల్, రెహమాన్, అంజయ్య, కొండయ్య, మునీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## స్పైసీ హబ్ రెస్టారెంట్ ప్రారంభం

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణం రైల్వేరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్పైసీ హబ్ రెస్టారెంట్‌ను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. రెస్టారెంట్‌కు విచ్చేసిన ఎంఎల్ఎను రెస్టారెంట్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ఆహార ప్రియులకు అందించాలని రెస్టారెంట్ యాజమాన్యానికి తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**

ఇందుకూరుపేట మండలం గుణపాటి రుక్మియమ్మ సుబ్బరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ పాఠశాలలో కొత్తూరు, పాములవారిపాలెం, సివి కండ్రిగ విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు ఆత్మీయంగా కలుసుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. వీరికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.